

బాధితులకు నేతలు సాయమందించాలి: ఎంఎల్‌ఎ బొలిశెట్టి

తాడేపల్లిగూడెం: నియోజకవర్గంలో తుపాను ప్రభావంతో వరద ముప్పు మరింత పెరిగే ప్రమాదం ఉందని, కూటమి నాయకులంతా రోడ్లపైకి వచ్చి ప్రజలకు సాయం అందించాలని ఎంఎల్‌ఎ బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పెంటపాడు మండలంలో ముంపుబారిన పడిన దర్శిపర్రు, వల్లూరుపల్లి, రాచర్ల, రావిపాడు, బి.కొండేపాడు, మీనవల్లూరు, రామచంద్రపురం గ్రామాల్లో శనివారం ఆయన పరిశీలించారు. ఆయనతో రైతులు తమ సమస్యలపై విన్నవించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో భారీగా 20,000 ఎకరాల్లో నష్టం వాటిల్లిందని, దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే కలెక్టర్‌కు తగిన సూచనలు చేశారని తెలిపారు. రాబోయే రెండు రోజులు వర్షం కురిచే అవకాశం ఉన్నందున కూటమి నాయకులు దగ్గరుండి సహాయక చర్యల్లో పాల్గొనాలని సూచించారు. వారితోపాటు గ్రామాల్లో మండల స్థాయిలో అధికారులు చర్యలు పర్యవేక్షిస్తున్నారన్నారు. ఆయన వెంట టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల బాబ్జి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

యనమదుర్రు ఉగ్రరూపం..

మూడవ ప్రమాద హెచ్చరిక జారీ చేసిన అధికారులు

భీమవరంలో 21, 26, 28, 38, 39వ వార్డుల్లోకి చేరిన వరద నీరు

ఆయిల్ ఇంజిన్లు, మోటార్లతో నీటిని తోడుతున్న వైనం

ముంపు ప్రాంతాలను పరిశీలించిన జెసి ప్రవీణ్ ఆదిత్య, ఎంఎల్‌ఎ అంజిబాబు

ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

గోదావరిపై నాటు పడవల రాకపోకలు నిలుపుదల

నీటిలోనే నానుతున్న నారుమడులు ,నాట్లు వరిచేలు

ఆందోళనలో రైతాంగం, ప్రజానీకం



భీమవరంలో ఉధృతంగా ప్రవహిస్తున్న యనమదుర్రు డ్రెయిన్

ప్రజాశక్తి - భీమవరం

ఒకపక్క ఎర్ర కాలువ ఉధృతంగా ప్రవహిస్తోంది.. మరోపక్క ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు వేగంగా ప్రవహిస్తోంది.. ఈ నేపథ్యంలో ఇటు వశిష్ట గోదావరి.. అటు యనముదుర్రు డ్రెయిన్ ఉగ్రరూపం దాల్చాయి. దీంతో గోదావరి పరివాహక లంక గ్రామాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. దీంతో గోదావరిపై నాటు పడవల రాకపోకలు పూర్తిగా నిలుపుదల చేశారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా గోదావరి రేవుల వద్ద పోలీసులు పహారా కాస్తున్నారు. యనమదుర్రు ఉధృతికి భీమవరంలోని 21, 26, 28, 38, 38వ వార్డుల్లో వరదనీరు చేరడంతో చెరువులను తలపిస్తున్నాయి. ముంపు ప్రాంతాలను జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రవీణ్ ఆదిత్య, ఎంఎల్‌ఎ అంజిబాబు పరిశీలించి సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను అప్రమత్తం చేశారు. మరో రెండు రోజుల పాటు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో రైతాంగం ప్రజానీకం ఆందోళన వ్యక్తం చేస్తోంది.

అల్పపీడన ప్రభావంతో మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు జిల్లా వాసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. అటు సామాన్య, మధ్యతరగతి ప్రజానీకంతో పాటు ఇటు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మూడు రోజుల నుంచి ప్రజలంతా ఇంటికే పరిమితమయ్యారు. వర్షం ధాటికి నారుమడులు, నాట్లు వేసిన పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. వర్షం ఇలాగే కొనసాగితే నాట్లు కుళ్లిపోయే ప్రమాదం ఉందని, ఎకరాకు రూ.10 వేల నుంచి రూ.13 వేల వరకూ నష్టం వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో రెండు రోజులు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో ప్రజలు హడలిపోతున్నారు. ఎర్రకాలువ ఉధృతంగా ప్రవహించడంతో యనమదుర్రు డ్రెయిన్‌కు పోటెత్తింది. దీంతో భీమవరం యనమదుర్రు డ్రెయిన్ ఉధృతంగా ప్రవహిస్తోంది. గట్ల అంచుల వరకూ నీరు ప్రవహించడంతో ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే అధికారులు మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. నాలుగో ప్రమాద హెచ్చరికకు దగ్గరలో పరిస్థితి ఉండడంతో అంతా ఆందోళన చెందుతున్నారు. బైపాస్ రోడ్డు వద్ద యనమదుర్రు గట్టు కోతకు గురయ్యే అవకాశం ఉండడంతో ఇసుక, మట్టి బస్తాలను సిద్ధం చేశారు. దుర్గాపురం, లంకపేట, మెంటేవారితోట, చాపల మార్కెట్‌తో పాటు 21, 26, 28, 38, 39వ వార్డుల్లోకి వరద నీరు చేరింది. గృహాల్లోకి సైతం వరద నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గృహోపకరణాలు తడిసి ముద్దయ్యాయి. ఈ నేపథ్యంలో ముంపు ప్రాంతాలను జిల్లా జాయింట్ కలెక్టర్ సివి.ప్రవీణ్ ఆదిత్య, భీమవరం ఎంఎల్‌ఎ పులపర్తి రామాంజనేయులు, మున్సిపల్ కమిషనర్ శ్యామలాదేవితో కలిసి శనివారం పరిశీలించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంత ప్రజలు అధైర్యపడొద్దని, అన్ని చర్యలూ తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయిల్ ఇంజిన్లు మోటార్లతో వరద నీటిని బయటకు తోడేందుకు చర్యలు చేపట్టారు. అలాగే ఇసుక మూటలు, మట్టి సంచులు సిద్ధం చేసి బలహీనంగా ఉన్నచోట ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకున్నారు. శ్రీ విజ్ఞాన వేదిక నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి ఆధ్వర్యంలో లంక పేటలో 40 మందికి, మెంటేవారితోట బస్ షెల్టర్‌లో 64 కుటుంబాలకు స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు భోజనాలు అందజేశారు. అలాగే మరో మూడు రోజుల పాటు భోజనాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

బిక్కుబిక్కుమంటూ లంకవాసుల జీవనం

గోదావరి పరివాహక ప్రాంత ప్రజలకు ఏటా వరద గండం వెంటాడుతూనే ఉంటుంది. ఏడాదిలో రెండుసార్లు వరద ధాటికి గురై సర్వస్వం కోల్పోతారు. ఈ నేపథ్యంలో మూడు రోజుల నుంచి అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాల ధాటికి ధవళేశ్వరం వద్ద నీటిని అధికస్థాయిలో విడుదల చేయడంతో వశిష్టగోదారి ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో ఏ క్షణాన ఏం జరుగుతుందోనని లంకగ్రామాల వాసులు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. ఇప్పటికే



ముప్పు ప్రాంతాలను పరిశీలిస్తున్న జెసి ప్రవీణ్ ఆదిత్య

గోదారి వెంబడి ఉన్న రేవులన్నీ నీటి మునిగాయి. దీంతో పలు ప్రాంతాల్లోని లంక గ్రామాల్లో వరద చేరుతున్న పరిస్థితి. ఇదే కొనసాగితే లంక గ్రామాల్లోని ఉద్యాన, ఆకు, కూరగాయ, పండ్ల తోటలన్నీ సర్వనాశనం అయ్యే పరిస్థితి ఏర్పతుంది. పెట్టిన వేల రూపాయల పెట్టుబడి అంతా నేల పాలు అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోదావరి ఉధృతంగా ఉండడంతో నాటు పడవల రాకపోకలను అధికారులు నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేశారు. కోడేరు, కరువుమిల్లి, పెదమల్లం వంటి రేవుల వద్ద పోలీసులు పహారా కాస్తున్నారు.

ముంపు బారిన 32,427 ఎకరాల్లో నాట్లు, 2,751 ఎకరాల్లో ఆకుమడులు

మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు రైతుల పరిస్థితి మరింత అగమ్యగోచరంగా మారింది. ఒక పక్క అమ్మిన ధాన్యానికి పూర్తిస్థాయిలో డబ్బులు రానప్పటికీ అప్పులు చేసి ఖరీఫ్ సాగు చేపట్టినా ప్రకృతి వైపరీత్యం తీవ్ర నష్టాన్ని తెచ్చిపెట్టింది. జిల్లా వ్యాప్తంగా 32,427 ఎకరాల్లో నాట్లు, 2,751 ఎకరాల్లో నారుమడులు ముంపు బారిన పడినట్లు వ్యవసాయ శాఖ జెడి జెడ్ వెంకటేశ్వరరావు తెలిపారు.

జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

కాలువల్లో గుర్రపు డెక్క తొలగింపును వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం



మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, అలాగే ప్రజలకు అవసరమైన చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. రెవెన్యూ మున్సిపల్, పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖల, విద్యుత్, అగ్నిమాపక శాఖలు నిరంతరం వరద పరిస్థితులను పర్యవేక్షించాలన్నారు. లోతట్టు ప్రాంతప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. కాలువలు, డ్రెయిన్లు, చెరువుల్లో ఎవరూ దిగకుండా సూచనలు చేయాలని తెలిపారు. పొలాలు ముంపునకు గురి కాకుండా సాగునీటి కాలువలు, డ్రెయిన్లలో గుర్రపుడెక్కను వెంటనే తొలగించాలని జల వనరుల శాఖ అధికారులను ఆదేశించారు. అన్ని పిహెచ్‌సిల్లో అవసరమైన మందులు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. వరదల సమయంలో ప్రజలు పాము, తేలు కాట్లకు గురయ్యే ప్రమాదం ఉందని, చికిత్సకు కావాల్సిన మందులు సిద్ధం చేసుకోవాలని ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాకు ఆటంకం లేకుండా జనరేటర్లను సిద్ధం చేయాలని ఆదేశించారు. బలహీనంగా ఉన్న విద్యుత్ స్తంభాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాల అనంతరం పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మునిసిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. రక్షిత నీటి పథకాలకు ఎలాంటి అంతరాయం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ముంపులో తాళ్లకోడు కాలనీ

సిపిఎం ఆధ్వర్యాన ఆందోళన

తాత్కాలికంగా మట్టి రోడ్డు వేసిన పంచాయతీ అధికారులు

ప్రజాశక్తి - ఆకివీడు



తాళ్లకోడు కాలనీలో ఆందోళన చేస్తున్న స్థానికులు, సిపిఎం నేతలు

మండలంలోని తాళ్లకోడు గ్రామంలోని 73 ఎకరాల కాలనీలో గ్రావెల్ రోడ్ల నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరైనా నిర్మాణంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేశారని సిపిఎం మండల కార్యదర్శి కె.తవిటినాయుడు విమర్శించారు. వెంటనే అత్యవసర ప్రాతిపదికపై రోడ్లు నిర్మించాలని కోరారు. మూడు రోజులుగా ఏకధాటిగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో శనివారం సిపిఎం నాయకులు, కార్యకర్తల బృందం శనివారం కాలనీని పరిశీలించి ఆ ప్రాంత వాసులతో కలిసి ఆందోళన చేపట్టింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాలనీలో పేదల ఇల్లు వర్షాల కారణంగా మునిగిపోయాయన్నారు. కలెక్టర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే నీటిని బయటకు పంపేలా చూడాలన్నారు. కాలనీ వాసులు బయటకు వెళ్లే దారిలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యను పరిష్కరించాలని గతంలో జిల్లా కలెక్టర్‌కు స్పందనలో వినతిపత్రం అందజేశామని తెలిపారు. కలెక్టర్ స్పందించి గ్రావెల్ రోడ్ల నిర్మాణానికి రూ.40 లక్షల నిధులు చేయించారని తెలిపారు. ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ రోడ్లు లేవని తెలిపారు. కలెక్టర్, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి కాలనీలో నిలిచిన నీటిని తోడి, వెంటనే గ్రావెల్ రోడ్లు వేయాలన్నారు. అలాగే తాగునీరు, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెంకి అప్పారావు, బివి.వర్మ, సందక సూరిబాబు, షేక్ వల్లి, బొడ్డుపల్లి రాంబాబు, నక్కాని సత్యనారాయణ, బార్నాల అప్పలనాయుడు పి.ప్రవీణ్, డి.భారతి పాల్గొన్నారు.

స్పందించిన పంచాయతీ..

తాళ్లకోడు కాలనీ వాసులు, సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన ఫలించింది. వెంటనే గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగభూషణం కాలనీలో మట్టి రోడ్డు నిర్మాణం ప్రారంభించారు. తాత్కాలికంగా బురద ఇబ్బంది లేకుండా ఈ పని చేపట్టినట్లు చెప్పారు. అధికారుల నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే మిగిలిన కార్యక్రమాలు ప్రారంభిస్తామని చెప్పారు.

వీడని ముసురు.. నీటమునిగిన పొలాలు

ప్రజాశక్తి - పెనుమంట్ర

శనివారం ఉదయానికి మండలంలో 35.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. పలు గ్రామాల్లో ఈదురు గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. నెగ్గిపూడి శివారు వనంపల్లి, నత్తారామేశ్వరం ప్రాంతాల్లో ఈదురుగాలల ప్రభావం కనిపించింది. మార్టేరు నుంచి పెనుమంట్రలోని బ్రాహ్మణ చెర్వు వద్ద పొలాలు చెరువులను తలపిస్తున్నాయి.

గణపవరం : వర్షాల కారణంగా యనమదుర్రు కాలువ నీటిమట్టం శనివారం అడుగున్నర పెరగడంతో ఎస్.కొండేపాడు లోకి నీరు రావడంతో గ్రామస్తులు ముందుజాగ్రత్త చర్యగా ఇసుక బస్తాలతో గట్టుకట్టి అడ్డుకట్ట వేశారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ వర్షాల వల్ల తమ గ్రామానికి ముంపు ప్రమాదం ఉందని చెప్పినా అధికారులు రాలేదని తెలిపారు. కాలువ నీటిమట్టం పెరిగితే తమ గ్రామానికి రాకపోకలకు ఇబ్బందులు కలుగుతాయని తెలిపారు. వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు

కురిసిన వర్షాల కారణంగా మండలంలో కేశవరం, ఎస్.కొండేపాడు, పిప్పర గ్రామాల్లో నారుమడులు నీట మునిగాయి. ఎర్రకాలువ పొంగడంతో ఈ పరిస్థితి నెలకొంది. రైతు సంఘం మండల కార్యదర్శి గుత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ యనమదుర్రు డ్రెయిన్‌కు సంబంధించి గట్టు వెంబడి ఉన్న కల్వర్టులు మరమ్మతులు చేయకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. రైతులను ఆదుకోవాలని కోరారు.

పాలకొల్లు : పాలకొల్లులో శనివారం ఉదయం ఈదురుగాలులతో కూడిన తేలికపాటి వర్షం పడింది. రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థలకు సెలవు ప్రకటించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. ఉద్యోగులు మాత్రం ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలోని బిఆర్‌ఎంవి మున్సిపల్ హైస్కూల్ మైదానం ఇంకా వర్షపు నీటిలోనే ఉంది..



ఎస్.కొండేపాడులో నీరు రాకుండా ఇసుక బస్తాలతో గట్టుకడుతున్న స్థానికులు

125 ఎకరాల్లో నారుమడులు, 1100 ఎకరాల్లో వరి నాట్లు మునక

ఆచంట : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నారుమడులు, నాట్లు నీటమునిగి దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. వేలాది ఎకరాల్లో నారుమడులు నాట్లు నాటిన పంట పొలాలు నీట మునిగినట్లు అధికారుల ప్రాథమిక లెక్కలు చెబుతున్నాయి. మండలంలో 10,200 ఎకరాల్లో రైతులు వరి సాగుకు సన్నద్ధమయ్యారు. ఇప్పటివరకూ 4500 ఎకరాల్లో నాట్లు పూర్తయినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. మరో 45 శాతం నారుమడులు దశలో ఉన్నాయి. అయితే మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మండలంలో 125 ఎకరాల్లో నారుమడులు నీట మునిగాయి. 1100 ఎకరాల్లో నాట్లు ముంపు బారిన పడ్డాయి. ఇవి కేవలం ప్రాథమిక అంచనాలు మాత్రమే. ముఖంగా మండలంలో ఆచంట, కొడమంచిలి, పెదమల్లం, కోడేరు, కందరవల్లి, కరుగోరుమిల్లి, వల్లూరు, పెనుమంచిలి, ఆచంటవేమవరం, శేషమ్మచెరువు, తదితర గ్రామాల్లో పొలాలు ముంపు బారిన పడ్డాయి. మండలంలో ఇటీవల కాలంలో బెంగాలీ నాట్లు ఎక్కువగా వేస్తున్నారు. ఈ సాగులో నారుమడి వేసిన 15 రోజులకే నాట్లు నాటుతున్నారు. పొలాల్లో నీరు పెరగడంతో పెద్ద ఎత్తున నాట్లు దెబ్బతినే పరిస్థితి నెలకొంది. వర్షం ఇలాగే కొనసాగితే పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఎకరాకు రూ.10 వేలకు పైగా నష్టం..

మండలంలో ఇప్పటికే 45 శాతం నాట్లు పూర్తయ్యాయి. మొత్తం రైతులు ఎకరాకు రూ.10 వేలకుపైగా పెట్టుబడి పెట్టారు. అధిక వర్షాలతో నష్టాల బారిన పడతామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నీట మునిగిన తాళ్లకోడు కాలనీ

ఆకివీడు : ఎడతెరిపి లేని వర్షాలకు ఆకుమడులు చెరువులుగా మారిపోయాయి. పల్లపు ప్రాంతాలు సైతం నీట మునిగాయి. ముఖ్యంగా 73 ఎకరాల్లో ఉన్న తాళ్లకోడు కాలనీ పూర్తిగా నీటమునిగింది. దీంతో కాలనీవాసులు ఇంటి నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. రెండు రోజుల నుంచి బయటకి రాక ఫోన్లు మీదే గడుపుతున్నారు. కాలువలో నీరు పొంగి కాలనీలో ప్రవేశిస్తోంది. ఇక పొలాల పరిస్థితి వర్ణనాతీతం. ఆకు మడులు నీటమునిగాయి. ఇప్పటికే ఎకరాకు రూ.పది వేల వరకూ పెట్టుబడి పెట్టారు. అదంతా నీటిపాలైందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వరద గోదావరి

ప్రజాశక్తి - ఆచంట



కోడేరు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వశిష్ట గోదావరి

ఎగువ నుంచి భారీగా వరద నీరు రావడంతో గోదావరి నిండుకుండలా ప్రవహిస్తోంది. ధవళేశ్వరం నుంచి దిగువకు సుమారు నాలుగు లక్షల క్యూసెక్కుల వరద నీరు విడుదల చేయడంతో నియోజకవర్గ పరిధిలోని గోదావరికి వరద పోటెత్తుతోంది. పెదమల్లం, కరుగోరుమిల్లి పుష్కర ఘాట్లు పూర్తిగా నీట మునిగాయి. కోడేరు, భీమలాపురం పుష్కర ఘాట్లలోకి వరద నీరు చేరింది. నీటి ప్రవాహం ఉధృతంగా మారడంతో నాటు పడవల రాకపోకలను అధికారులు నిషేధించారు. తహశీల్దార్ ఐపి.శెట్టి గోదావరి పరివాహక గ్రామాల్లో పర్యటించారు. నది మధ్యలో ఉన్న అయోధ్యలంక, ఆనగార్లంక, పుచ్చలంక గ్రామాల విఆర్‌ఒలను అప్రమత్తం చేశారు. అక్కడ లోతట్టు ప్రాంతాల్లో నివశిస్తున్న వారిని అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

పోలవరం: పోలవరంలో గోదావరి నీటిమట్టం శనివారం సాయంత్రానికి అనూహ్యంగా పెరిగింది. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరి ఉపనదులైన శబరి, మంజీర, ప్రవర, పర్ణ, ప్రాణహిత, ఇంద్రావతి, కిన్నెరసాని, మానేరుల్లోని వరద నీరు పెద్దఎత్తున గోదావరిలోకి చేరుతోంది. గోదావరిలోకి ఎగువ ప్రాంతాల నుండి అదనపు జలాలు వస్తుండడంతో నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. పట్టిసీమ ఆలయానికి నలువైపులా ఇసుక తిన్నెలు నీటమునిగాయి.

వర్షం.. విలాపం..!



భారీ వర్షాలతో రెండు జిల్లాల్లోని ప్రజలు విలవిల్లాడుతున్నారు. ఓ పక్క వరదల ముప్పు.. మరోపక్క పంటలు నీట మునగడంతో అంతా ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఇదే క్రమంలో ఈ కష్టనష్టాల వెనకున్న పాలకుల వైఫల్యాలు తెరపైకొస్తున్నాయి.

ఓ మోస్తారు వర్షాలతో ప్రారంభమై ఎడతెరిపి లేని భారీ వర్షాలు కురవడంతో డెల్టాలో పంటలు నీట మునగ్గా.. ఏజెన్సీ, మెట్ట ప్రాంతాల్లో వాగులు ఉప్పొంగి రవాణా వ్యవస్థను చిన్నాభిన్నం చేశాయి. దీంతో వేలేరుపాడు, కుక్కునూరు, బుట్టాయగూడెం, జీలుగుమిల్లి మండలాల్లో పలు గ్రామాల నడుమ రాకపోకలు స్తంభించడంతోపాటు వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో విద్యుత్ సరఫరా, కమ్యూనికేషన్ వ్యవస్థ స్తంభించింది. ఇక పెదవాగు సృష్టించిన విధ్వంసం అంతా ఇంతా కాదు. పెదవాగు ఉధృతికి అల్లూరినగర్ వద్ద కారు కొట్టుకుపోయిందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. స్థానికులు ప్రాణాలకు తెగించి ఐదుగురి ప్రాణాలను కాపాడారు. బుట్టాయగూడెం మండలం గుబ్బల మంగమ్మ గుడి వద్ద చిక్కుకున్న 150 మందిని స్థానికులు, రెవెన్యూ అధికారులు చాకచాక్యంగా బయటకు తీసుకొచ్చి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అదే మండలంలో కాజ్‌వేపై నిలిచి వరదలో చిక్కుకున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సును రెవెన్యూ అధికారులు, యాత్రికులు సురక్షితంగా బయటకు తీసుకొచ్చి ఏడుగురు విద్యార్థులను కాపాడారు. అదే రోజు రాత్రి తెలంగాణాలోని పెదవాగుకు గండిపడడంతో వేలేరుపాడు మండలంలోని పలు గ్రామాలకు కంటి మీద కునుకు కరువైంది. సుమారు 20 గ్రామాల వరకూ వరద ప్రభావానికి గురవ్వగా ఐదు గ్రామాల్లో ప్రజలు సర్వం కోల్పోయి తీవ్రంగా నష్టపోయారు. ఇంట్లో సామగ్రితోపాటు ఆరుబయట కట్టిన పశువులు సైతం కొట్టుకుపోయి మృత్యువు పాలయ్యాయి. ఆస్తినష్టం తీవ్రంగా ఉన్నా ప్రాణాపాయం లేకుండా చాలామంది సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీయడంతోపాటు ప్రాణనష్టం లేకుండా పోయింది. పెదవాగుకు గండి, కాజ్‌వేలపై రాకపోకలు నిలిచిపోవడం, రోడ్లు కొట్టుకుపోవడం, డెల్టాలో పొలాలు నీట మునగడం పాలకుల వైఫల్యాలను మరోసారి తెరపైకి తెచ్చాయనడంలో ఎటువంటి సందేహమూ లేదు.

కాజ్‌వేలపై వంతెనలు నిర్మించాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. అవి ప్రతిపాదనల దశకు చేరుకోకపోవడం విచారకరం. అదే సమయంలో కొన్నింటికి ప్రతిపాదనలతోపాటు టెండర్లు ఖరారు చేసి పనులు ప్రారంభించినా ఇప్పటికీ అతీగతీ లేని పరిస్థితికి పట్టిన్నపాలెం వంతెన పనులే నిదర్శనం. ఐటిడిఎకు వెళ్లే మార్గం, రెడ్డిగణపవరం వెళ్లే మార్గంలో పలుచోట్ల వంతెనలు నిర్మించాల్సి ఉంది. ఇక విలీన మండలాలైన వేలేరుపాడు, కుక్కునూరులో పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. పోలవరం ముంపులో ఉన్నారనే పేరుతో అక్కడ రోడ్లు సైతం మరమ్మతు చేయడం ఆపేశారంటే ప్రభుత్వం నిర్లక్ష్యం ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక కాజ్‌వేలు, కల్వర్టుల నిర్వహణ సక్రమంగా లేక కొద్దిపాటి వర్షం, వరదలకే దెబ్బతింటున్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం కాజ్‌వేలు, కల్వర్టులు, రోడ్లపై ప్రత్యేక దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఇక డెల్టాలో మురుగు కాల్వల్లో గుర్రపుడెక్క, తూడు వంటివి తొలగించకపోవడంతో పరిస్థితి దయనీయంగా మారింది. కాల్వలకు నీరు వదిలే ముందైనా ఒఅండ్ఎ పనుల కిందైనా మురుగుకాల్వలను బాగు చేయాల్సి ఉంది. వర్షాలు ప్రారంభమయ్యాక రసాయనాల పిచికారీ ద్వారా గుర్రపుడెక్కను నిర్మూలించే ప్రయత్నం చేస్తున్నారు. దానివరకూ బాగానే ఉంది. ఆ వ్యర్థాలైనా ఎలా దిగువకు వెళ్తాయనేది అందరి ప్రశ్న. ఇదే క్రమంలో భారీ వర్షాలు డెల్టాను ముంచెత్తాయి. దీంతో పొలాల్లో చేరిన నీరు సక్రమంగా లాగక రైతులు తల్లడిల్లుతున్నారు. అలాగే వదిలేస్తే నారు, నాట్లు కుళ్లిపోయే ప్రమాదం ఉంది. దీంతో మోటారు ఇంజిన్లు పెట్టి నీటిని తోడుతున్నారు. దీంతో పెట్టుబడి వ్యయం పెరుగుతోంది. కొన్నిచోట్ల నాట్లు దెబ్బతినడంతో నారు కోసం పరుగులు తీయాల్సిన దుస్థితి నెలకొంది. మొత్తంగా పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా సార్వా సాగు ప్రారంభంలోనే వరి రైతులు అష్టకష్టాలు పడుతున్నారు.

ఏదేమైనా భారీ వర్షాలు, వరదలు జిల్లాలోని ఏజెన్సీ, మెట్ట, డెల్టా ప్రాంత ప్రజలు, రైతుల కంట కన్నీరు పెట్టిస్తున్నాయనడంలో ఎటువంటి సందేహమూ లేదు. ప్రజాప్రతినిధులు, అధికారులు తాత్కాలిక చర్యలు, పరామర్శలతో సరిపెట్టకుండా నష్టపరిహారం ఇప్పించడంతోపాటు సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

- వివిఎస్‌ఎస్‌వి.ప్రసాద్

ముంపు ప్రాంతాల్లో వ్యవసాయాధికారి పర్యటన



రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ అధికారులు

ఉండి : మూడు రోజులుగా కురుస్తున్న అధిక వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు. నీట మునిగిన పంటకు నష్టపరిహారంగా ఎరువులు, విత్తనాలు సబ్సిడీపై ఇప్పించాలని రైతులు అధికారుల వద్ద విజ్ఞప్తి చేశారు. నాట్లు వేయని రైతులు కొద్ది రోజులు వాయిదా వేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు రైతులకు సూచించారు. శనివారం మండల వ్యవసాయ అధికారి బి.సంధ్య ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ అధికారి విద్యార్థి వెంకటేశ్వరరావు, ఆకివీడు సహాయ వ్యవసాయ సంచాలకులు కెఎ ఎస్‌ఎస్.శ్రీనివాస్ మండలంలోని పంట పొలాలను సందర్శించి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా కురుస్తున్న అధిక వర్షాలకు జిల్లాలోని అన్ని మండలాల్లో అధిక మొత్తంలో నారుమడులు నీట మునిగాయన్నారు. నారుమడులు దెబ్బతింటే తక్కువ కాల పరిమితి గల రకాలను ఎంచుకొని మరలా నారుమడులు వేసుకోవాలని వివరించారు. ఆకివీడు వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులందరూ సమూహంగా ఏర్పడి పంట పొలాల్లోని మురుగు నీటి ప్రవాహాన్ని మురుగుబోదెల ద్వారా బయటకు పోయే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. మండలంలో 1000 ఎకరాల్లో నాట్లు, 230 ఎకరాల్లో నారుమడులు నీట మునిగాయని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు జె.ఆల్ఫ్రెడ్, రైతులు పాల్గొన్నారు.

జెడ్‌పిహెచ్ పాఠశాల అభివృద్ధికి కృషి

భీమవరం టౌన్ : చిన అమిరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి నిరంతరం తమ వంతు సహకారం అందిస్తామని ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు సాగి ప్రసాద రాజు హామీ ఇచ్చారు. ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేషన్, ప్రసాద్ కన్‌స్ట్రక్షన్స్(ప్రాజెక్ట్ వర్క్స్) లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో చిన అమిరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను సాగి ప్రసాదరాజు ప్రారంభించారు.

పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు కిరణ్మయి

గణపవరం: గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గణపవరం, సరిపల్లి, వడ్డిగూడెం, కొమ్మర, అర్ధవరం గ్రామాల్లో శనివారం ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు వేసినట్లు డాక్టర్ కిరణ్మయి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. సిహెచ్ఓ జాలాది విల్సన్ బాబు మాట్లాడుతూ డెంగీ జ్వరాలపై ప్రజలకు గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రైతాంగాన్ని ఆదుకోవాలి : రైతు సంఘం నాయకులు

పెంటపాడు: మండలంలోని వరిపొలాలు మొత్తం నీటి మునిగి సముద్రంలా ఉన్నాయని రైతుసంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు చిర్ల పుల్లారెడ్డి, కరక వెంకటరావు అన్నారు. శనివారం పెంటపాడు ప్రజాసంఘాల కార్యాలయం వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు చిర్ల పుల్లారెడ్డి, కరక వెంకట్రావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు మాట్లాడుతూ గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షాలకు రైతుకి ఆదిలోనే ఇబ్బందులు ఎదురయ్యాయని, ప్రభుత్వం దిగివచ్చి రైతులని ఆదుకోవాలని వారు కోరారు.

ఆర్‌డిఒకు జర్నలిస్టుల వినతి

నరసాపురం: జర్నలిస్టులపై విశాఖపట్నంలో ఇటీవల వైసిపి ఎంపీ విజయ్ సాయి రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద శనివారం జర్నలిస్టులు ధర్నా చేశారు. అంతక ముందు సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి విజయసాయి రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఆర్‌డిఒ అంబరీష్‌కు వినతి పత్రం అందించారు.

ఉప కారాగారం తనిఖీ

నరసాపురం: నరసాపురం అదనపు సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) కె.శ్రీనివాస్ శనివారం నరసాపురం ఉప కారాగారాన్ని తనిఖీ చేశారు. ముందుగా వంటశాలను, ఆహార పదార్థాలను, జైల్ ప్రాంగణాన్ని పరిశీలించారు. ముద్దాయిల కేసు వివరాలు, వారి ఆరోగ్యంపై ఆరా తీశారు. న్యాయవాదిని నియమించుకోలేని వారు జైల్ విజిటింగ్ లాయర్‌ని సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు.

గ్రామాలాభివృద్ధికి సహకరించాలి

ఆచంట: పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధికి సహకరించాలని మాజీ మంత్రి, ఆచంట ఎంఎల్ఎ పితాని సత్యనారాయణను పోడూరు మండల సర్పంచులు కోరారు. శనివారం పోడూరు మండలం కొమ్ము చిక్కాలలో ఎంఎల్ఎ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందించారు. ఎన్నికల్లో ఎవరి పార్టీకి వారు ఓట్లు వేస్తారని, గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులను కలుపుకుంటూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని పితాని వివరించారు.

మాజీ సర్పంచిపై దాడి

వీరవాసరం: దూసనపూడి మాజీ సర్పంచిపై జరిగిన దాడి సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్ శనివారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మాజీ సర్పంచి దాడి కాశీ వెంకట నరసింహరావు ఇంటి ముందరకు పక్కంటివారైన చెన్ను బాలసుబ్రహ్మణ్యం, చెన్ను సత్యనారాయణ, చెన్ను చంద్రమౌళిలకు చెందిన మురుగునీరును ఇష్టానుసారంగా వదిలేస్తున్నారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. గత కొంత కాలంగా ఇదే పరిస్థితి కొనసాగడంతో వారిని కాశీ ప్రశ్నించినందుకు తన ఇంటి పైకి వచ్చి పై ముగ్గురు వ్యక్తులు దాడి చేశారంటూ ఫిర్యాదు చేశారన్నారు. ఫిర్యాదుదారుడికి తీవ్ర గాయలైనట్టు తెలపడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నానని తెలిపారు.

పంట బోదెలో పడిన ట్రాన్స్‌ఫార్మర్

మొగల్తూరు : గత నాలుగు రోజులుగా సంభవించిన వర్షం, గాలులకు విద్యుత్ శాఖకు చెందిన ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలకు నష్టం వాటిల్లింది. మొగల్తూరులోని గుంట పల్లవిపాలెం సమీపంలో శనివారం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మ ఒరిగి పంట బోధిలో పడింది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ని యంత్రాలతో బయటికి తీసి ఆ ప్రాంతంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశామని విద్యుత్ శాఖ ఎఇ శివప్రసాద్ తెలిపారు. మొగల్తూరులో ఐదు విద్యుత్ స్తంభాలు ధ్వంసం అయ్యాయి, పేరుపాలెంలో ఒక విద్యుత్ స్తంభం విరిగిపడిందని ఎఇ తెలిపారు. వాటికి మరమ్మతులు నిర్వహించి సరఫరాను పునరుద్ధరించామన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి పరిరక్షణ మండలి జిల్లా అధ్యక్షులుగా రాము

కాళ్ల: ఎస్‌సి, ఎస్‌టిలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే సంక్షేమ పథకాలను అందేలా కృషి చేస్తానని మూసుకూడి రాము శనివారం తెలిపారు. రాష్ట్ర ఎస్‌సి, ఎస్‌టి పరిరక్షణ మండలి జిల్లా అధ్యక్షులుగా నియమితులయ్యానన్నారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు బుల్లా రాజారావు ఉత్తర్వులు జారీ చేశారన్నారు. జిల్లాలోని ఎస్‌సి, ఎస్‌టిలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందజేస్తున్న పథకాలు, అలాగే వారి హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తానని తెలిపారు.

రోడ్లు జలమయం

ఉండి: గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని మహదేవపట్నం శివారు రామచంద్రపురం వెళ్లే రహదారి పూర్తిగా జలమయం అవడంతో శనివారం ఆ రహదారిని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు, గ్రామ సర్పంచి వణిమా నాగ వెంకట సుబ్బలక్ష్మి శ్రీనివాస్, పంచాయతీరాజ్ జెఇ సోమేశ్వరరావులు పరిశీలించారు. ఈ సందర్భంగా జుత్తిగ నాగరాజు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి తమ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని, ఆయన దృష్టికి ఈ రహదారి విషయాన్ని తీసుకెళ్లి రహదారి పునర్నిర్మించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

అనారోగ్యంతో వెల్ఫేర్ అసిస్టెంట్ మృతి

గణపవరం: గణపవరం పంచాయతీ పరిధిలోగల మూడవ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న గోపిరెడ్డి రాజేష్(34) అనారోగ్య కారణంగా వైజాగ్ మెడికల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందినట్లు పంచాయతీ కార్యదర్శి డిఎస్ఆర్.ప్రసాద్ తెలిపారు. శనివారం ఉదయం రాజేష్ కుటుంబసభ్యుల్ని కలిసి వారిని పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మట్టి ఖర్చుల నిమిత్తం రూ.25 వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం రాజేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కైకలూరు అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ బి.వెంకట రత్నమ్మ, మూడో సచివాలయం కార్యదర్శి ఎ.భాస్కరరావు, సచివాలయం పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

మొగల్తూరు : మండలంలోని కొత్తపాలెం గ్రామానికి చెందిన వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. దీనికి సంబంధించి ఎస్ఐ కె.వెంకటరమణ తెలిపిన వివరాల ప్రకారం కృష్ణాజిల్లా ముదినేపల్లి మండలం పెయ్యేరు గ్రామానికి చెందిన గురజాడ రమేష్(33) సుమారు 13 సంవత్సరాల కిందట కొత్తపాలెం గ్రామానికి చెందిన యువతిని వివాహం చేసుకుని గ్రామంలోనే స్థిరపడ్డాడు. రమేష్ ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. శనివారం ఉదయం 6 గంటల ప్రాంతంలో ఇంటిలోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు గమనించి సమాచారాన్ని తండ్రి నాగరాజుకు తెలిపారు. తండ్రి గురజాడ నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసాపురంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రమేష్‌కు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

వ్యక్తిని కత్తితో నరికి చంపిన మహిళ

నరసాపురం: మండలంలో ఒక వ్యక్తిని మహిళ కత్తితో నరికి చంపిన సంఘటన కలకలం రేపింది. పోలీసుల కథనం ప్రకారం చినమైనవాని లంక గ్రామానికి చెందిన మైలా చంద్రశేఖర్‌ను వేములదీవి సర్దుకొడప గ్రామానికి చెందిన తిరుమాని చంద్రకళ కత్తితో తలపై నరికి హత్య చేసింది. మృతుడు చంద్రశేఖర్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య ఉపాధి కోసం గల్ఫ్ దేశానికి వెళ్లగా చంద్రశేఖర్ తన ఇద్దరు పిల్లలతో గ్రామంలో నివసిస్తూ ఉన్నాడు. శనివారం సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి

భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసిరెడ్డి కోటేశ్వరరావు

ప్రజాశక్తి - ఆచంట


రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం(సిఐటియు) జిల్లా అధ్యక్షులు దాసిరెడ్డి కోటేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద గల భవన నిర్మాణ కార్మిక సంఘం భవనము నందు మండల కార్యదర్శి కేతా నాగాంజనేయులు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా అమలౌతున్న సంక్షేమ పథకాలను గత ప్రభుత్వం మెమో 1214 పేరుతో ఆపివేసిందని అన్నారు. అనేక దఫాలుగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా పెడచెవిన పెట్టిందని, పర్యావసానంగా ఎన్నికల్లో భవన నిర్మాణ కార్మికుల ఆగ్రహానికి గురైందని తెలిపారు. ఆనాడు భవన నిర్మాణ కార్మికుల ఆందోళనలలో పాల్గొన్న టిడిపి, జనసేన నాయకత్వం మేం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ బోర్డు పునరుద్ధరిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో వాగ్దానం చేసారని తెలిపారు. హామీని నమ్మిన భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున ఓట్లు వేసి ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి రావడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా 2018 నుంచి ఆగిపోయిన పెండింగ్ క్లెయిమ్ నిధులు విడుదల చేయాలని, కరోనా కారణంగా మరణించిన కార్మికులందరికీ బీమా వర్తింపచేయాలని, సంక్షేమ బోర్డులో నమోదైన ప్రతీ కార్మికునికీ వయస్సుతో సంబంధం లేకుండా తక్షణం రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేయాలని, సంక్షేమ బోర్డును తిరిగి ఏర్పాటుచేసి గత ఐదు సంవత్సరాలుగా ఆగిపోయిన అప్లికేషన్ల స్వీకరణా కార్యక్రమాన్ని పున్నప్రారంభించాలని, 50 సంవత్సరాలు నిండిన అర్హత కలిగిన ప్రతీ కార్మికునికి రూ.5 వేల పింఛన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆచంట మండల కమిటీ నాయకులు పూసల ఏడుకొండలు, సానబోయిన సత్యనారాయణ, బొలిశెట్టి సత్యనారాయణ, దొంగ రాజు, కలపర్తి శ్రీనివాస్, తానేలంక లక్ష్మీనారాయణ, గుమ్ములూరి సత్యనారాయణ, ఇళ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

ట్రెండ్ ఫాలో అవుతున్న యువత

భీమవరంలో సెలూన్‌ను ప్రారంభించిన ఎంఎల్ఎ అంజిబాబు, సినీనటి అశ్వినిశ్రీ

ప్రజాశక్తి - భీమవరం టౌన్

నేటితరం యువత అందానికి ప్రాధాన్యత ఇస్తున్నారని, ట్రెండ్ ఫాలో అవుతున్నారని ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు, సినీనటి అశ్వినిశ్రీ(సర్దార్ గబ్బర్ సింగ్, బిగ్ బాస్ ఫేం) అన్నారు. భీమవరం జెపి రోడ్డులో నూతన గ్రీన్ ట్రెండ్స్ యూనిసెక్స్ హెయిర్ అండ్ స్టైల్ సెలూన్‌ను వారు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ అంజిబాబు మాట్లాడుతూ భీమవరం పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ఇటువంటివి రావడం అభినందనీయమని అన్నారు. గ్రీన్ ట్రెండ్స్ చూస్తుంటే ఒక అద్భుత కళాఖండంలా ఉందని, యువకులు, ఇంజనీర్లు వ్యాపారాలు చేయడం మంచి పరిణామమని తెలిపారు. సినీనటి అశ్వినిశ్రీ మాట్లాడుతూ తాను కూడా బిజినెస్ చేయాలని అనుకుంటున్నానని, భీమవరంలో మర్యాదలను తట్టులేకపోయాయని అన్నారు. ఈ ట్రెండ్ బ్యూటీ సెలూన్‌లో మహిళలను, పురుషులను అందంగా తీర్చిదిద్దేలా కొత్త టెక్నాలజీ హంగులతో రూపొందించిన సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. మన ఆత్మవిశ్వాసమే మన అందాన్ని పెచ్చుతుందన్నారు. ప్రస్తుతం రెండు చిత్రాల్లో నటిస్తున్నానని అన్నారు. సెలూన్ మేనేజింగ్ పార్టనర్స్ ఆదిత్య, సాయి కిరణ్, సుజిత, రేవతి మాట్లాడుతూ మొత్తం 400 బ్రాంచ్ లున్నాయని, ఆంధ్రప్రదేశ్‌లో 37వ బ్రాంచ్‌గా భీమవరంలో ప్రారంభించామని తెలిపారు. సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తూ భీమవరంలో గ్రీన్ ట్రెండ్స్ సెలున్ ప్రారంభించామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు, పట్టణ అధ్యక్షుడు చెన్నమల చంద్రశేఖర్, పొత్తూరి బాపిరాజు, ఎఎంసి మాజీ ఛైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, మాజీ సర్పంచి బుద్దరాజు శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.


స్టైల్ సెలూన్‌ను ప్రారంభిస్తున్న సినీనటి అశ్వినిశ్రీ

మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలి

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు

ప్రజాశక్తి - తణుకు

విధి నిర్వహణలో ఉండగా ప్రమాదవశాత్తు మృతిచెందిన చిటికెల శ్రీను(40) కుటుంబానికి రూ.25 లక్షలు పరిహారం ఇవ్వాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కర్రి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ధనాల వెంకటరావు డిమాండ్ చేశారు. శనివారం తణుకు పట్టణంలో పైడిపర్రు స్మశానం దగ్గర పనిచేస్తున్న సందర్భంలో కరెంటు షాక్ కొట్టి చిటికెల శ్రీను అక్కడికక్కడే మృతిచెందాడు. జిల్లా కేంద్ర ఆసుపత్రి వద్ద సిఐటియు యూనియన్ నాయకులు పివి ప్రతాప్, శ్రీను భౌతికాయం సందర్శించి అక్కడికి వచ్చిన మున్సిపల్ కమిషనర్ బివి రమణ ముందు బాధిత కుటుంబానికి రూ.25 లక్షలు ఇవ్వాలని, భార్య ఎల్లారికి ఉద్యోగం ఇవ్వాలని, ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు, ప్రతాప్, వెంకట్రావులు మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు ఎలాంటి రక్షణ లేకపోవడం వల్లనే శ్రీను మృతిచెందారన్నారు. ప్రభుత్వానికి, కార్మికుల పని పరిస్థితులపై ఎన్నో సార్లు విన్నవించినా స్పందన లేదని విమర్శించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేసేంత వరకు పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎన్.ఆది నారాయణబాబు, మందుల య్య, అయ్యప్ప, నాగేంద్ర కుమార్, వై.మంగ, అరుణాదేవి, వై.ధనలక్ష్మీ, పద్మ పాల్గొన్నారు.

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఉభయగోదావరి జిల్లాల ప్రధాన కార్యదర్శి కామన మునిస్వామి చిటికెల శ్రీనుకి యూనియన్ తరఫున జోహర్లు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.


బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని నినదిస్తున్న కార్మికులు

ప్రతిఒక్కరికీ చట్టాలపై అవగాహన అవసరం


ఆచంట : వల్లూరులో ర్యాలీ చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

ఆచంట: ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన ఉండాలని పెనుమంట్ర ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎ.కృష్ణకుమారి సూచించారు. పని ప్రదేశాల్లో మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపుల నిరోధానికి ప్రభుత్వం చేపట్టిన చట్టంపై పెనుమంట్ర ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎ.కృష్ణకుమారి మహిళలకు వివరించారు. ఈ సందర్భంగా వల్లూరు చిట్టూరి వారి వీధిలో అంగన్వాడీ కేంద్రం వద్ద నుంచి పరిసర ప్రాంతాల మీదగా ర్యాలీ నిర్వహించారు. బేటి బచావో బేటి బడావో కార్యక్రమంపై కూడా అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. బాల్య వివాహాల నిరోధానికి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందని, దీనిని ఎవరైనా అతిక్రమించినచో చట్టపరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్, లీగల్ అడ్వైజర్ పి.దుర్గా, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

భీమవరం : మహిళలకు చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని భీమవరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ పిబిఎల్ సరోజిని సూచించారు. పట్టణంలోని 36వ వార్డు పరిధిలో రామరాజు తోట అంగన్వాడీ కేంద్రంలో మిషన్ శక్తి 100 రోజుల అవగాహనా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ సరోజిని మహిళలకు ఉన్న చట్టాలు, ఆరోగ్య సూత్రాలు, పోషకాహారంపై మహిళలకు సూచనలు, సలహాలు అందజేసి మాట్లాడారు. ముఖ్యంగా బాల్య వివాహాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. బాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని చెప్పారు. బాల్య వివాహాల నిరోధానికి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందని, దీనిని అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నేడు సమాజంలో గృహహింస రోజురోజుకీ పెరుగుతుందని, దీని నిరోధానికి గృహహింస చట్టం ఉందని పేర్కొన్నారు. ఎవరైనా గృహ హింసకు పాల్పడితే రక్షణ పొందేందుకు అనేక అవకాశాలు ఉన్నాయని, ఎవరూ అధైర్య పడకుండా, ఎటువంటి అఘాయిత్యాలకు పాల్పడకుండా ధైర్యంతో ముందుకు సాగలని సూచించారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఎఎన్ఎం సులోచన, అంగన్వాడీ కార్యకర్త ఎం.వెంకటేశ్వరమ్మ, ఆశా కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



భీమవరం: మాట్లాడుతున్న సూపర్వైజర్ సరోజిని

నీట మునిగిన వరినాట్లు పరిశీలన


పాలకోడేరు : వరిచేలను పరిశీలిస్తున్న ఏడి నారాయణ రావు

ప్రజాశక్తి - పెనుగొండ

మండలంలోని గ్రామాల్లో భారీ వర్షాలకు ముంపుకు గురైన వరినాట్లను మండల వ్యవసాయ అధికారి స్పందన, ట్రైన్సడిపార్ట్మెంట్ రైతు కేంద్ర సేవా సిబ్బంది పరిశీలించారు. మండలంలోని 15 గ్రామాల్లో 63, హెక్టార్లు నారుమడులు, 1320 హెక్టర్‌లోని వరినాట్లు నీటమునిగాయని ట్రైన్ డిపార్ట్మెంట్ తెలిపారు. మురుగునీరు కాలవల ద్వారా విడుదల చేయాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. ఊడ్చిన వరినాట్లకు వీలైనంత త్వరలో నీటిని తొలగించి ఎకరానికి 20 కేజీల చొప్పన యూరియా 20 కేజీలు, పొటాస్ 20 కేజీలు వేసి అధికంగా అందిస్తే మరలా పిలక తొడుగుతుందని మండల వ్యవసాయ అధికారి పి.స్పందన సూచించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

పెనుమంట్ర : మండలంలోని పలు ప్రాంతాలను శనివారం సందర్శించినట్టు మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఎడిఆర్ డాక్టర్ టి.శ్రీనివాస్ తెలిపారు. స్థానిక ఫారం సైన్సిస్టు, ఏరువాక కేంద్రాలు, కెవికె సభ్యులు, వ్యవసాయ శాఖాధికారులతో కూడిన బృందాలు, పశ్చిమగోదావరి, తూర్పు గోదావరి, ఏలూరు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లోని ముంపుకు గురైన వరిచేలను విస్తృతంగా సందర్శించి రైతులకు తగుసూచనలు చేశామని వెల్లడించారు. గోదావరి మండలాల్లోని ఐదు జిల్లాలలో 913. 45 హెక్టార్లలో నారుమడి, 17,074.75 హెక్టార్లలో ప్రాధన పొలం ముంపుకు గురైనట్లుగా తెలిపారు. అనంతరం రైతులకు పలు సూచనలు చేశారు.

పాలకోడేరు : గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల గ్రామాల్లో నారుమడులు, నాట్లు వేసిన పొలాలు ముంపుకు గురయ్యాయని, రైతులు అప్రమత్తంగా వ్యవహరించి రక్షణ చర్యలు చేపట్టాలని భీమవరం సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాస్, భీమవరం డిఆర్‌సి వ్యవసాయ అధికారి బాల నాగేశ్వరమ్మ సూచించారు. పాలకోడేరులో ముంపునకు గురైన వరిచేలను మండల వ్యవసాయ అధికారి వి.నారాయణరావుతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్, బాల నాగేశ్వరమ్మ మాట్లాడారు. యనమదుర్రు ఉధృతంగా ప్రవహిస్తున్న కారణంగా వరి చేలు ముంపుబారిన పడ్డాయని చెప్పారు. మండలంలో 11 వేల 50 ఎకరాలలో ఖరీఫ్ సాగు జరుగుతుందని, వర్షాల దాటికి 6 వేల ఎకరాలకు సరిపడా సుమారు 100 హెక్టార్లలో నారుమడి, 300 హెక్టార్లలో నాట్లు వేసిన వరిచేలు పూర్తిగా నీటి మునిగాయని తెలిపారు. వీరి వెంట సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులు ఉన్నారు.

పాలకొల్లు రూరల్: మండలంలోని లంకలకోడేరు, దగ్గులూరు, శివదేవుని చిక్కాల గ్రామాల్లో అధిక వర్షానికి ముంపుకు గురైన వరి నారుమడులను పరిశీలించడానికి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం మార్టేరు నుంచి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ గిరిజా రాణి, ఉండి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.మల్లికార్జున రావు, డాక్టర్ ఎమ్.వెరోనికా, శాస్త్రవేత్త ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం వచ్చారు. మండలంలోని అధిక వర్షానికి ముంపుకు గురైన వరి నారుమడులను పరిశీలించారు. కార్యక్రమంలో పాలకొల్లు వ్యవసాయ విస్తరణ అధికారి కె.ప్రవీణ్, గ్రామ వ్యవసాయ సహాయకులు డి.నరేంద్ర కుమార్ పాల్గొన్నారు.

గణపవరం: వర్షాల వల్ల మునిగిన వరిచేలను శనివారం గణపవరం తహశీల్దార్ వై.రాంబాబు, ఎఇ ప్రసాద్ పరిశీలించారు. మండలంలో కేశవరం, ముప్పర్తిపాడు, కోమర్రు, పిప్పర, మొయ్యేరు గ్రామాల్లో నీటి మునిగిన వరి చేలను పరిశీలించారు. వర్షాల కారణంగా 2035.5 ఎకరాలు నీటి మునిగాయని తెలిపారు. ఎఇ ప్రసాద్ మాట్లాడుతూ పొలంలో ఉన్న నీరును బయటకు పోయేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

వీరవాసరం: మండలంలో ముంపుకుగురైన నారుమడులను రక్షించుకోవడంలో రైతులు, వ్యవసాయాధికారులు సూచనలు పాటింటి నారుమడులను సంరక్షించుకోవాలని మండల వ్యవసాయాధికారిణి బిన్సిబాబు రైతులకు సూచించారు. ఈ మేరకు శనివారం ఆమె వీరవాసరం, మేంటేపూడి, బాలేపల్లి, మత్స్యపురి గ్రామాలలో పర్యటించి ముంపుకుగురైన నారుమడులను పరిశీలించారు.

తాడేపల్లిగూడెం: మండలంలో 11709 ఎకరాల్లో వరి పంట నీట మునిగినట్లు మండల వ్యవసాయ అధికారి ఆర్ఎస్ ప్రసాద్ తెలియజేశారు. ఎర్ర కాలువ ఆయ కట్టు కింద సుమారు 874 ఎకరాలు వరి పంట నీట మునిగిందని, అలాగే అధిక వర్షాల వల్ల పిల్ల కాలువలు పొంగటంతో 3636 ఎకరాల్లో వరి నీట మునిగిందని తెలిపారు.

సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకుల వినతి

ప్రజాశక్తి - భీమవరం టౌన్

భీమవరం పట్టణంలో ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని భీమవరం నియోజకవర్గ ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులుకి ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యన వినతిని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో ఉన్న ఎస్‌సి హాస్టల్‌లో తాగునీటి సదుపాయం సరిగ్గా లేదని, విద్యార్థులు అనారోగ్యాలకు గురవుతున్నారని, జిఒ నెంబర్ 35 రద్దుచేసి ఎయిడెడ్ విద్యా సంస్థలకు పూర్వవైభవం తీసుకొచ్చే విధంగా ప్రయత్నం చేయాలను కోరుతూ ఎంఎల్ఎకి వినతిపత్రం అందించామని వారు తెలిపారు.

మహారాజశ్రీ గుడివాడ 11వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో, కృష్ణాజిల్లా గుడివాడ
I.D.O.P NO: 23/2021

Between:
వంగ ఇమ్మానుయేలు ... పిటిషనర్
మరియు
వంగ మరియమ్మ ... రెస్పాండెంట్

To
వంగ మరియమ్మ w/o ఇమ్మానుయేలు, వయసు 38, D.No.4-8, కొమ్మళ్ళమూడి గ్రామం, పసలపూడి, గున్నసపూడి, నందివాడ మండలం, కృష్ణాజిల్లా. (ప్రస్తుత నివాసం దుగ్గిరాల గ్రామం దెందులూరు మండలం ఏలూరు జిల్లా)

పై నెంబరు దావా నందు మీ హాజరు నిమిత్తం మీకు ది **26-7-2024**న వాయిదా ఉన్నది. మీరు స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని ఆరోజున శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలుపుకొనవలసిందిగా శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ ప్రకటన ఇవ్వడమైనది లేనియెడల మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించబడును.

ఇట్లు
సార్తిపల్లి శ్యాం ప్రసాద్
న్యాయవాది,
గుడివాడ
గుడివాడ.
తేది:19-7-2024.
సెల్: 9966101222

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT :: SANGAREDDY
O.S.No. 262 of 2022

Between:-
Garela Ramulu ...Plaintiff
AND
Smt. G. Jayamma and others ...Defendants

To
1. Datla Suraj Varma S/o. Raghava Raju, aged about 47 years, Occ: Business.
2. Viswanadha Raju S/o. Narayana Raju, aged about 63 years, Occ: Business.
3. K.S.S. Venkatapathi Raju S/o. Viswanadha Raju, aged about 41 years, Occ: Business. The defendants No.4 to 6 are R/o. H.No.27-13-15, Sapota Lodge Street, Sriramapuram, Bheemavaram, West Godavari District, A.P.
...Defendants No.4 to 6

Whereas, the plaintiff herein filed suit vide O.S.No.262 of 2022 for partition and separate possession against you and others in respect of the suit schedule property on the file of Hon'ble Senior Civil Judge at Sangareddy and the said suit now stands posted on 13-08-2024 for your appearance.

Hence, you are hereby informed to appear before the Hon'ble Senior Civil Judge at Sangareddy on 13-08-2024 at 10.30 a.m., either in person or though counsel, failing which, the matter will be decided ex-parte as per law.

(By order of the Court)
R. VENKATESHAM
Advocate
SANGAREDDY DIST.,
Telangana.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT SANGAREDDY
I.A.No. 964 of 2022
in
O.S.No. 262 of 2022

Between:-
Garela Ramulu ... Petitioner/Plaintiff
AND
Smt. G. Jayamma and others ...Respondents/Defendants

To
1. Datla Suraj Varma S/o. Raghava Raju, aged about 47 years, Occ: Business.
2. Viswanadha Raju S/o. Narayana Raju, aged about 63 years, Occ: Business.
3. K.S.S. Venkatapathi Raju S/o. Viswanadha Raju, aged about 41 years, Occ: Business. The defendants No.4 to 6 are R/o. H.No.27-13-15, Sapota Lodge Street, Sriramapuram, Bheemavaram, West Godavari District, A.P.
...Respondents/Defendants No.4 to 6

Whereas, the petitioner/plaintiff herein filed suit vide O.S.No.262 of 2022 for partition and separate possession against you and others in respect of the suit schedule property on the file of Hon'ble Senior Civil Judge at Sangareddy, along with I.A.No.964 of 2022 for interim injunction and the said I.A., is now stands posted on 13-08-2024 for your appearance.

Hence, you are hereby informed to appear before the Hon'ble Senior Civil Judge at Sangareddy on 13-08-2024 at 10.30 a.m., either in person or though counsel, failing which, the matter will be decided ex-parte as per law.

(By order of the Court)
R. VENKATESHAM
Advocate
SANGAREDDY DIST.,
Telangana.

CHANGE OF NAME

I, **BACHU NAGARAJU**, S/o. Bachu Subbarao, D.No. 2-248, Tedlam, T Narasapuram Mandal, Eluru Dt. A.P. I have changed my name from **BOCHU NAGARAJU** (Old name) to **BACHU NAGARAJU** (New name) hence forth I am being called **BACHU NAGARAJU**, S/o. Bachu Subbarao, for all purposes.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT :: SANGAREDDY
I.A.No. 965 of 2022
in
O.S.No. 262 of 2022

Between:-
Garela Ramulu ...Petitioner/Plaintiff
AND
Smt. G. Jayamma and others ...Respondents/Defendants

To
1. Datla Suraj Varma S/o. Raghava Raju, aged about 47 years, Occ: Business.
2. Viswanadha Raju S/o. Narayana Raju, aged about 63 years, Occ: Business.
3. K.S.S. Venkatapathi Raju S/o. Viswanadha Raju, aged about 41 years, Occ: Business. The defendants No.4 to 6 are R/o. H.No.27-13-15, Sapota Lodge Street, Sriramapuram, Bheemavaram, West Godavari District, A.P.
...Respondents/Defendants No.4 to 6

Whereas, the petitioner/plaintiff herein filed suit vide O.S.No.262 of 2022 for partition and separate possession against you and others in respect of the suit schedule property on the file of Hon'ble Senior Civil Judge at Sangareddy, along with I.A.No.965 of 2022 for interim injunction and the said I.A., is now stands posted on 13-08-2024 for your appearance.

Hence, you are hereby informed to appear before the Hon'ble Senior Civil Judge at Sangareddy on 13-08-2024 at 10.30 a.m., either in person or though counsel, failing which, the matter will be decided ex-parte as per law.

(By order of the Court)
R. VENKATESHAM
Advocate
SANGAREDDY DIST.,
Telangana.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జంగారెడ్డిగూడెం వారి కోర్టులో
O.S.No :145/2022

మాజేటి అప్పారావు ...వాది
Vs
బిట్రా సత్యనారాయణ మరియు ఇద్దరు ...ప్రతివాదులు

2 వ ప్రతివాది:
శ్రీమతి బిట్రా @కిర్ల అనూష, భర్త: దిలీప్, వయస్సు: 24 సం మావుళ్ళమ్మ గుడి దగ్గర, భీమవరం, ప.గో.జిల్లా.

పై నంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు తెలియచేయునది యేమనగా: పై నంబరు దావా మీ పైన మరియు ఇంకా ఇద్దరి పైన వాది గారు దావాలో పరిహారము నిమిత్తం పైన తెలిపిన శ్రీ కోర్టువారి యెదుట దావా వేసి ఉన్నారు సదరు దావాలో మీకు యెన్ని సార్లు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినా మీరు తీసుకోకుండా ఉన్నందున, మీ హాజరు నిమిత్తం ది: 27-08-2024 తేదీకి వాయిదా కలదు కనుక ఆ రోజు అనగా ది: 27-08-2024 తేదీన ఉదయం గం.10-30 ని॥లకు పైన తెలిపిన శ్రీ కోర్టు వారి యెదుట మీరు స్వయముగా గానీ, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ తరపు సమాధానము దాఖలు చేసుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానము చేయబడును
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

Sri **P.S.R.K.లక్ష్మణరావు**, B.A.B.L.,
అడ్వొకేటు, 10-4-101,
సుబ్బారెడ్డి కాలనీ,
జంగారెడ్డిగూడెం.
Station: Jangareddigudem
Date: 22-07-2024.
సెల్:9440328779.